RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజా ప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 265 సోమవారం జూలై 21 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH





- జమాల్ పూర్ 39 సర్వే నెంబర్ లో అధికారుల మాయాజాలం.
- ఉన్న భూమికంటే ఎక్కువ రిజిస్ట్రేషన్లు చేసిన అధికారులు.
- డబుల్ రిజిస్ట్రేషనలతో దండుకున్న అధికారులు.
- పార్టు బి లో పెట్టి అధికారుల లీలలు.
- కార్యాలయాల చుట్టూ తిరిగిన న్యాయం జరగని వైనం.
- అసలు పట్టాదారుల గుర్తింపు రికార్ధుల పరిశీలన వివరాలను గొప్యంగా ఉంచుతున్న అధికారులు.
- లక్షల్లో చేతులు మారుతున్నట్లు ఆరోపణలు.
- ఉన్నంతా ధికారులు స్పందించకపోతే నిజమైన పట్టాదారులకు అన్యాయం.

# భూభారతి లో

# అసలు పట్టాదారులకు న్యాయం జరిగేనా...?

మనప్రజాప్రతినిధి//రాయికోడ్ : రాయికోడ్ సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం జమాల్ పూర్ గ్రామ శివారు లోని 39 సర్వే నెంబర్ లోని భూమి, రిజిస్ట్రార్, రెవిన్యూ అధికారులకు బంగారు బాతుగా మారింది. ధరణి పోర్టల్ ప్రవేశానికి ముందు కాసుల కక్కుర్తికి అడ్డగోలుగా భూ రిజిస్ట్రేషన్లు చేశారు. సర్వే నెంబర్ లో వాస్తవానికి 237 ఎకరాల భూమి ఉండగా 350 ఎకరాలకు పైగా ఉన్నట్లు రిజిస్ట్రేషన్లు చేశారు. తప్పుడు ధ్రువపత్రలు, డబుల్ రిజిస్ట్రేషన్లు చేయడం తో ఉన్న భూమి కంటే సుమారు 113 ఎకరాల లేని భూమి ఉన్నట్లు అధికారులకాంత తెలిసే తతంగం కొనసాగించారు. అనంతరం ధరణి పోర్టల్ ప్రవేశ పెట్టగానే అసలు విషయం బయటపడటం తో సదరు సర్వే నెంబర్ లోని భూమిని పార్ట్ బి లో పెట్టారు. అప్పటినుంచి స్థానిక రెవవెన్యూ అధికారులు సమస్యను పరిస్కరించాకుండా మీనమెషాలు లెక్కిస్తున్నారు. ఇప్పటికే అనేకసార్లు రికార్ధులను పరిశీలించిన అధికారులు సమస్య పరిష్కరించకుండా గొప్యత



పాటించడం తో పట్టాదారులు ఎవరు అసలైన వారు. ఎవరు మోసపోయారు అనేది తెలియక భూమి కొన్న ప్రతివారు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్న కనీసం కనికరం లేని అధికారులు మధ్యవర్ధులు, రియల్ బ్రోకర్లతో కలిసి భూ విస్తీర్ణానికి తగిన స్థాయిలో లంచాలు డీల్ అయినా వారి కె పట్టా పాస్ బుక్ లు అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు విశ్వాసనీయంగా తెలిసింది. అప్పట్లో రియల్ బ్రోకర్లు, సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులు అందినంత దండుకుని భూ కొనుగోలు దారులను నిండా ముంచారు. ప్రస్తుతం స్థానిక రెవెన్యూ అధికారులు మధ్యవర్ధులతో కలిసి తమతో మామూళ్ళ వసూలు అంశం కొలిక్కి వచ్చిన వారి దస్త్రాలు పరిశీలించి పట్టా పాస్ బుక్ లు అందించేందుకు యత్నిస్తున్నారు. ఇందులో నాయబ్ తహశీల్దార్, పలువురు కార్యాలయ అధికారులు ఉన్నట్లు తెలిసింది. 39 సర్వే నెంబర్ అంశం లో ఒక ప్రత్యేక గ్రూపు ను సిద్ధం చేసుకున్న సదరు అధికారి తహసీల్దార్, ఆర్డిఓ ను సైతం తప్పు దోవ పట్టిస్తూ తతంగం నడిపిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి 39 సర్వే నెంబర్ లోని భూ కొనుగోలు దారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చట్ట ప్రకారం నిజమైన పట్టాదారులకు న్యాయం జరిగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నకిలీ పట్టాలు చేయించిన బ్రోకర్ల కు చేసిన అధికారులకు చట్ట ప్రకారం శిక్షించి, మోసపోయిన వారికి నష్టపరిహారం బాద్యుల నుంచి రికవరీ చేసి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.